**తేది 12.07.2014 న (శనివారం) ప్రధానోపాధ్యాయుల సమావేశములో**

**జిల్లా విద్యాశాఖాధికారివారు ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు చేసిన సూచనలు**

**అసెంబ్లీ:**

- మొదటి గంటకే ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ అసెంబ్లీలో సమావేశమవ్వాలి. రెండవ గంటకు అసెంబ్లీ ప్రారంభమవ్వాలి.
- అసెంబ్లీకి ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది హాజరు కావాలి. ఆయా తరగతులవారీగా విద్యార్థులు క్రమశిక్షణతో, వరుసక్రమంలో ఉండేటట్లు తరగతి ఉపాధ్యాయులు చూడాలి.
- ఉపాధ్యాయులు ఏ కారణం చేతనైనా ప్రార్థనలో హాజరుకాకపోతే వారు ఉదయం పూట సి.ఎల్. లేదా అర్హతగల సెలవు తప్పకపెట్టాలి.
- అసెంబ్లీలో ప్రతిరోజు ఒక్కో విషయంపై అనగా జాతీయ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు, పర్యావరణం, పరిశుభ్రత మొదలగు అంశాలపై ప్రధానోపాధ్యాయుడు పిల్లలతోగాని, ఉపాధ్యాయులతోగాని చెప్పించాలి. ప్రధానోపాధ్యాయుడు ఆయా అంశాల గురించి చెప్పాలి.

**పచ్చదనం – పరిశుభ్రత:**

- పాఠశాల పరిసరాలు శుభ్రంగా వుండేటట్టు చూడాలి. చెత్తాచెదారం లేకుండా, పిచ్చిమొక్కలు లేకుండా పరిసరాలను శుభ్రంగా వుంచేటట్టు ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయులు అందరు శ్రద్ధ కనపరచాలి.
- తరగతిగదులు, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్, సైన్సు ల్యాబ్‌లు, వ్యాయామోపాధ్యాయుని గదులను తరుచుగా బూజులుదులిపి పరిశుభ్రంగా వుండేటట్టు చూడాలి.
- పాఠశాల యాజమాన్య కమిటీ ఆధ్వర్యములో సమావేశాలు నిర్వహించి పాఠశాల ప్రాంగణంలో అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

**టాయ్‌లెట్స్ – త్రాగునీరు:**

- పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు ఉపయోగించే మరుగుదొడ్లు మరియు టాయ్‌లెట్స్‌ను పరిశుభ్రంగా వుంచాలి.
- పాఠశాలకు మంజూరగు మెయింటెనెన్స్ గ్రాంట్‌నుండి నెలకు రూ॥500/–లు చొప్పున మరుగుదొడ్లు మరియు టాయ్‌లెట్స్ పరిశభ్రతకు ఉపయోగించాలి.
- మధ్యాహ్నభోజన సిబ్బంది, నైట్‌వాచ్‌మెన్, అటెండర్‌లను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలి.
- గ్రామ పంచాయితీ అధికారులతో, సర్పంచ్‌తోను మరియు పట్టణ ప్రాంతంలో శానిటరీ వర్కర్స్ సహాయంతో చర్చించి పాఠశాల మరుగుదొడ్లు మరియు టాయ్‌లెట్స్‌ను పరిశుభ్రంగా వుంచేటట్టు చేయాలి.
- ప్రతీ పాఠశాలలో మరుగుదొడ్లు మరియు టాయ్‌లెట్స్‌కు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు నీటి సదుపాయం కల్పించి పరిశుభ్రంగా ఉంచుటకు చర్యలు గైకొనాలి. నీటి సదుపాయంలేని పాఠశాలలో తొట్టెలు మరియు బకెట్స్‌తో నీటి సదుపాయాన్ని కల్పించాలి.
- మరుగుదొడ్లు మరియు టాయ్‌లెట్స్‌కు సున్నంవేసి బాలికలు మరియు బాలురు మరుగుదొడ్లు అని తెలిపేవిధంగా పేర్లు రాయించాలి.

**మధ్యాహ్నభోజన పథకం:**

- మధ్యాహ్నభోజనం వండే ప్రదేశం మరియు పరిసరాలు పరిశుభ్రంగా వుంచాలి.
- వండే పదార్థాలు (బియ్యం, పప్పు, చింతపండు వగైరా) పాత స్టాక్ కాకుండా చూసుకోవాలి.
- పాత స్టాక్‌ను రిటర్న్‌చేసి కొత్త స్టాక్‌ను తెప్పించుకోవాలి.
- వంటకు ఉపయోగించే పదార్థాలను భద్రపరిచే కంటెయినర్స్‌ను మరియు వండే పాత్రలను పరిశుభ్రంగా వుంచాలి.,
- కేంద్రప్రభుత్వం ఆదేశించిన విధంగా తాజా పప్పులను, కాయకూరలను, ఆకుకూరలను వండాలి.
- మధ్యాహ్నభోజన మెనూను అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలి.
- ఇంప్లిమెంటింగ్ ఏజన్సీ భోజనాన్ని పాఠశాల ఆవరణలోనే వండాలి. ఇంటివద్ద వండి తీసుకురాకూడదు. అలా జరిగిన పక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు మండల విద్యాశాఖాధికారి బాధ్యులగుదురు.
- కూరగాయలు తాజాగా వుండేటట్టు చూడాలి. వాటిని ఉప్పునీటితో కడిగి శుభ్రం చేసిన తరువాతే వాటిని ముక్కలుచేసి వంటకు సిద్ధం చేయాలి.

- కూరగాయలు తరిగేటప్పుడు శుభ్రమైన చాపను పరిచి వాటిని తరగాలి. నేలపై పెట్టి తరగరాదు.
- వంటకు ఉపయోగించే వంటచెరకును పరిశుభ్రమైన ప్రాంతంలో నిల్వచేయాలి.
- వంటచేసే సిబ్బంది ప్రతిరోజు స్నానంచేసి, పరిశుభ్రమైన బట్టలు వేసుకొని వంటచేయాలి. వంటచేసే ముందు పరిశుభ్రంగా సబ్బుతో చేతులు కడగాలి. వంటచేసే సిబ్బంది పరిశుభ్రతను గూర్చి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పర్యవేక్షించాలి.
- విద్యార్థులు ప్రతిరోజూ భోజనానికి ముందు మరియు తరువాత సబ్బుతో చేతులు కడుక్కనే విధంగా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలి.
- వినియోగించిన బియ్యానికి మరియు అటెండెన్స్ రిజిష్టర్‌లో విద్యార్థుల అటెండెన్స్‌కు సరిపోవాలి. మధ్యాహ్నభోజనంకు చెందిన అన్ని రిజిష్టర్స్‌ను అప్‌డేట్‌గా వుంచాలి.
- ప్రతిరోజూ ఇద్దరు లేదా ముగ్గురు ఉపాధ్యాయులు మధ్యాహ్నభోజనాన్ని పర్యవేక్షించాలి. ఉదయం భోజనం వండే దగ్గర నుండి విద్యార్థులు భోజనం చేసేంతవరకూ పర్యవేక్షించాలి.

**విద్యార్థుల హెల్త్ చెకప్:**

- పాఠశాలలో విద్యార్థులకు తరుచుగా హెల్త్ చెక్‌అప్ చేయించాలి.
- జవహర్ బాల ఆరోగ్య రక్ష కార్డులను తప్పనిసరిగా నిర్వహించాలి. ఆయా కార్డుల్లో వున్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు నింపాలి.
- అవసరమైన మందులు, ఐయోడిన్, ఆయింట్‌మెంట్, థర్మామీటర్, కాటన్, బేండెజ్‌లతో కూడిన ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లను పాఠశాలలో అందుబాటులో వుంచాలి.

**పదవ తరగతి పరీక్షల సంస్కరణలు:**

- జి.వో.ఎమ్.ఎస్.నెం.17 ప్రకారం 9 & 10వ తరగతులకు నిరంతర సమగ్ర మూల్యాంకన విధానంలో బోధనజరగాలి.
- నిర్ధేశించిన సామర్థ్యాల ఆధారంగా ఉపాధ్యాయులు పాఠ్యబోధన జరపాలి. తరగతిగది కార్యక్రమాలను నిర్వహించాలి.
- ఫార్మేటివ్ మరియు సమ్మేటివ్ ఎసెస్‌మెంట్ టెస్ట్‌లను నిర్ధేశించిన కాలనిర్ణయ పట్టికను అనుసరించి జరపాలి.
- సాంవత్సరిక మరియు పీరియడ్ ప్రణాళికలను తప్పనిసరిగా రాసి, ప్రధానోపాధ్యాయుని పరిశీలనార్థం సమర్పించాలి. ప్రణాళికల ఆధారంగా పాఠ్యబోధన జరపాలి.
- గైడ్స్, క్వశ్చన్ బ్యాంక్, స్టడీమెటీరియల్స్ విద్యార్థులు వాడకుండా ఉపాధ్యాయులు చూడాలి.
- టెక్స్ట్ బుక్స్ వినియోగం, పిల్లల నోట్స్ చూడడం, టి.ఎల్.ఎమ్. వినియోగం, ప్రతిస్పందనలను నమోదుచేయడం, ప్రోజెక్ట్ వర్క్స్, స్లిప్‌టెస్ట్‌లను నిర్వహించడం, గ్రేడులను కేటాయించడం, ఎప్పటికప్పుడు సంబంధిత రికార్డులలో నమోదు చేయడంచేయాలి.
- ప్రధానోపాధ్యాయులు పై అంశాలన్నీ పరిశీలించి తన డైరీలో, లెసన్‌ప్లాన్‌లో నమోదు చేయాలి.
- ప్రధానోపాధ్యాయులు **మొదటి పీరియడ్:** హాజరు పరిశీలన, మధ్యాహ్నభోజనం పర్యవేక్షణ, మెమో వర్క్ చూడడం. **రెండవ పీరియడ్:** సబ్జెక్టు బోధన. **మూడవ పీరియడ్:** టీచర్స్ లెసన్ ప్లాన్ చూడడం. **నాలగవ పీరియడ్:** టీచర్ లెర్నింగ్ ప్రోసెస్ పరిశీలించడం. **ఐదవ పీరియడ్:** సి.సి.ఇ. పరిశీలన (ప్రోజెక్టు వర్క్స్, సమ్మేటివ్ పరీక్షల నిర్వహణ). **ఆరవ పీరియడ్:** విద్యార్థుల నోట్‌బుక్స్, ఫార్మేటివ్ అసెస్‌మెంట్ పరిశీలన. **ఏడవ పీరియడ్:** ఆఫీస్ రికార్డులు. **ఎనిమిదవ పీరియడ్:** తల్లిదండ్రులు, సందర్శకులతో గ్రీవెన్స్ మొదలగు కార్యక్రమాలను నిర్వహించాలి.
- సోమవారం: **తెలుగు,** మంగళవారం: **ఆంగ్లం,** బుధవారం: **లెక్కలు,** గురువారం: **సైన్స్,** శుక్రవారం: **సోషల్,** శనివారం: **హిందీ** సబ్జెక్టును 3, 4, 5, 6 పీరియడ్స్‌లలో ప్రధానోపాధ్యాయులు నిర్వహించాలి.

**స్టడీ అవర్స్ & రెమీడియల్ టీచింగ్ :**

- 10వ తరగతి విద్యార్థులకు ఉదయం 8.45 నుండి 9.45 వరకు, సాయంత్రం 4.40 నుండి 5.40 వరకు స్టడీఆవర్ నిర్వహించాలి.
- 6 నుండి 9వ తరగతుల్లో గల వెనుకబడిన విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం 4.40 నుండి 5.40 వరకు రెమీడియల్ టీచింగ్ చేయాలి. సోమవారం: **తెలుగు,** మంగళవారం: **ఆంగ్లం,** బుధవారం: **లెక్కలు,** గురువారం: **సైన్స్,** శుక్రవారం: **సోషల్,** శనివారం: **హిందీ** రెమీడియల్ టీచింగ్ నిర్వహించాలి. తేది **13.07.2014** (సోమవారం) నుండి నిర్వహించాలి.

**పదవతరగతి హేండ్‌బుక్స్ :**

- ప్రభుత్వం సరఫరా చేసేలోగా మాడ్యుల్స్‌ను ఉపాధ్యాయులు www.sites.google.com/site/deovizag నుండి డౌన్‌లోడ్ చేసుకొని అందులో నిర్ధేశించిన విధంగా బోధన గావించాలి.